# శ్రీ అగరాల ఈశ్వర రెడ్డి

శ్రీ అగరాల ఈశ్వర రెడ్డి ఆరవ శాసనసభ (1978-1983) స్పీకరుగా 1982వ సంవత్సరం సెప్టెంబరు 7వ తేదీన ఏకగ్రీవంగా ఎన్నికై 1983వ సంవత్సరం జనవరి 16వ తేదీ వరకు ఆ పదవిని నిర్వహించారు.

వీరు 1934వ సంవత్సరం జూలై ఒకటవ తేదీన తిరుపతిలోని తుక్కివాకంలో జన్మించారు. మద్రాసు క్రిస్టియన్ కాలేజీనుండి డిగ్రీ పట్టా పొందిన తరువాత మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో డబుల్ ఎమ్.ఎ., మద్రాసు లా కాలేజీలో ఎల్.ఎల్.బి., పిహెచ్‌డి పూర్తి చేశారు.

శ్రీ ఈశ్వం రెడ్డి 1967వ సంవత్సరములో నాల్గవ శాసనసభ, 1978వ సంవత్సరములో ఆరవ శాసనసభకు చిత్తూరు జిల్లా తిరుపతి నియోజకవర్గం నుండి శాసనసభ్యుడిగా ఎన్నికైనారు. వీరు 1980-1981 సంవత్సరాల మధ్యకాలంలో ప్రభుత్వ సంస్థల కమిటీకి అధ్యక్షునిగా పనిచేశారు. 1981-1982 సంవత్సరాల మధ్య కాలంలో డెప్యూటీ స్పీకరు హోదాలో అర్జీల, విశేషాధికారాల కమిటీల అధ్యక్షులుగా పనిచేశారు.

సభానిర్వహణ విషయంలో నియమ నిబంధనలను సమర్థవంతముగా అమలు చేసారు. సభ్యులు ప్రసంగాలు చేసే సమయంలో సంయమనం పాటించి, నిరాధారమైన ఆరోపణలు చేయరాదని పలు ప్రశస్తమైన రూలింగులను ఇచ్చారు.

వీరు ఆల్ ఇండియా పొలిటికల్ సైన్స్ అసోసియేషన్‌కు వైస్ ప్రెసిడెంట్‌గా, ఐ.ఐ.పి.ఎ. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ స్టాండింగ్ కమిటి సభ్యునిగా, మాడభూషి అనంతశయనం ఇన్‌స్టిట్యూట్ అధ్యక్షులుగా ఉన్నారు. అంతేకాక ఎస్.వి. యూనివర్సిటీ సిండికేట్ సభ్యునిగా, ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ బోర్డు సభ్యునిగా, ఉస్మానియా యూనివర్సిటీ సెనేట్ సభ్యునిగా పనిచేశారు.

శ్రీ ఈశ్వర రెడ్డి యునైటెడ్ కింగ్‌డమ్, యురోప్, రష్యా, చైనా, అమెరికా దేశాలలో పర్యటించారు.

వీరు పేరుపొందిన రచయిత. "లోకసభ ఎలక్షన్స్ ఇన్ 1977 అండ్ 1980 ఇన్ ఆంధ్రప్రదేశ్, ది ఎలక్టోరల్ రిఫామ్స్ ఇన్ ఇండియా, స్టేట్ పాలిటిక్స్ ఇన్ ఇండియా అండ్ హౌ హై ఈజ్ హైయర్ ఎడ్యుకేషన్ టుడే" పుస్తకాలను రచించి ప్రచురించారు. ది హిందూ, ఆంధ్రజ్యోతి, డక్కన్ క్రానికల్ మొదలైన వార్తా పత్రికలలో వ్యాసాలు రాస్తున్నారు.

శ్రీ ఈశ్వర రెడ్డి సేవలకు గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రమశక్తి అవార్డు నిచ్చి సత్కరించింది.

## శ్రీ అగరాల ఈశ్వర రెడ్డి స్పీకరుగా ఎన్నికైన సందర్భంగా చేసిన ప్రసంగం

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు, ప్రతిపక్ష నాయకులు, సోదర శాసనసభ్యులు, సోదరి శాసనసభ్యులు, అందరికి నా కృతజ్ఞతలు. మన పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో సభాపతి అంటే ఒక కీలకమైన పాత్రను నిర్వహిస్తాడనేది నిర్వివాదాంశం. అటువంటి వున్నత పదవికి నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అంటే మీ అందరి మన్ననలను చూస్తే నాలో ఏమన్నా వున్నాయోమోననే సందేహం నాకే వస్తుంది. కాని యీ మన్ననలకు నాలో ఒకవేళ లేశమైన వుండదేమోగాని ఎక్కువగా నన్ను గురించి ప్రస్తుతించారు, నేను ఏదో పెద్ద మేధావిని అని పెద్ద న్యాయవాదిని అని కూడ కొంత మంది చెప్పడం జరిగింది. కాని ఒకటి మాత్రం చెప్పదలచుకున్నాను. I am only an Advocate on record. I did not practice. రూలింగ్ గురించి లేక దీని గురించి మీ తీర్పు ఏమని పెద్ద పెద్ద ప్రతిపక్షనాయకులు గద్దించి అడుగుతుంటే అదేదో కామన్ సెన్స్‌తో చెప్పడం జరుగుతుంది గాని పెద్ద లీగల్ ఎరుడిషన్‌తో చెప్ప లేదని మనవి చేస్తున్నాను. ఈ దినం ప్రతిపక్షనాయకులతో పాటు అందరూ నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారంటే నాకు ఎంతో హర్షదాయకంగా వుంది. ఇంకొక విషయం ఏమంటే యిక్కడ యీ సభలో నాకన్న దిట్టలు, మిన్నలు ఎందరో వున్నారని నాకు బాగా తెలుసు, వారికి ఆ అవకాశంరాలేదు, అదేదో నాకు కలిగింది అంటే అది నాఅదృష్టం అని చెప్పాలి. ఏదో ప్రతిభావంతుడిగా విధి నిర్వహణలో సరిగా చేస్తున్నారని యిన్నాళ్లు యాజ్ ఎ డిప్యూటీ స్పీకరు, యాక్టింగు స్పీకరు మీరందరు అనుకుంటే అదేదో మీరు యిచ్చిన సహకారం వల్లనే, ఆవేశపూరితంగావున్న సమయములో, కోపోద్రిక్తులై వున్న సమయములో ఏదో నాకు తోచిన రీతిగా మిమ్ములను నవ్వించి లేక మీ మనస్సును కష్ట పెట్టి ఎట్లాగో అట్లా అటు యిటు తర్జనభర్జలనకు తావు యిస్తూ చమత్కారంగా తీసుకువెళ్లాను, అది మీరు యిచ్చిన పట్టువల్ల జరిగింది. నాకేదో తెలిసి ప్రతిభావంతంగా చేశానని కాదు. మన్ననలను కురిపించి ప్రశంసించారు. మంచిదే, కాని ప్రశంసించిన తరువాత దీనివల్ల రేపు మీకు ఏదైనా కొంత కాలవ్యవధి యిస్తాననేది కూడ లేదు. శాసనసభ అఖరు

రోజులు, సభాపతి గురించి ఏదో చెప్పాము. పది నిమిషాలు అదనంగా దొరుకుతుంది అనుకోవచ్చు కొంత మంది, అది కూడ లేదు.

ఎవరు మాట్లాడలేదో మొదట వారికి కృతజ్ఞతలు తెలుపుకోవాలి. Particularly, I am grateful to you all, all the Legislators. యీా వైపున ఆ వైపున వున్నవారందరు నా సహోదరులు, సహోదరీమణులు, మీరందరు చేయూత యిచ్చి నా విధి నిర్వహణలోతోడ్పడ్డారు, మీ అందరికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను, ముఖ్యంగా దాసుగారు ఒక మాట చెప్పారు. మా చిత్తూరు జిల్లా నుండి రామకృష్ణం రాజుగారు వచ్చారు, శాసన మండలికి అధ్యక్షులు అయ్యారు. 550 పైగా సభ్యులుండే లోకసభలో అనంతశయనం అయ్యంగారు డిప్యూటి స్పీకరుగా వుండి తరువాత స్పీకరు కావడం జరిగింది. అంటే ఒక ప్రసక్తి ఏమంటే కన్వెన్షన్ ప్రకారం డిప్యూటి స్పీకరుగా వున్నవారిని స్పీకరు స్థానానికి ఖాళీ ఏర్పడినప్పుడు హుందాతనం పెంచడానికి ఎలివేట్ చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. అలాంటిదే నాకు ఒక అవకాశం దొరికింది. అది దురదృష్టమో అదృష్టమో చెప్పలేనుగాని అసెంబ్లీ కొనసాగితే మీ అందరి సహకారముతో హుందాతనంగా నడిపించేవాడిని. నాకు ఎంతో ఆహ్లాదంగా వుంది, నన్ను ఎంతో ప్రశంసించి మంచి మాటలు చెప్పారు, I am grateful to all the Hon. Members. I thank the Leader of the House. Leader of Opposition and our revered Chief Minister for conducting me to this August Chair after duly conducting the formality, which is an interesting relic of the past. పర్టిక్యులర్లీ ప్రొటెమ్ స్పీకరుగా మూర్తిరాజుగారు నాలుగవసారి ఎం.ఎల్.ఎ.గా వున్నారనుకుంటాను. నా ఎన్నికను యిక్కడ డిక్లేరు చేయడం అంటే ఆ భాగ్యం కూడ కలిగింది, వారు పితామహులుగా వుంటూ ఎన్నిక చేసినందుకు వారికి కూడ పర్టిక్యులర్లీ I am thankful to him. I express my greatful thanks and humble acknowledgements for, the high honour which was showered on me. I thank the people also who have congratulated me today. ఇంతకంటే చెప్పవలసింది ఏమీలేదు, ప్రతిపక్షాలతో స్వపక్షముతో ఫేర్గా వుంటాను అని చెప్పే మాట ఎప్పుడూ వుండే మాటే, ఎవరైనా నన్ను తప్పుగా భావించి నేను తీసుకున్న దృక్పధంవల్ల నొప్పించివుంటే వారందరూ నన్ను క్షమించాలని కోరుతున్నాను. కొన్ని సమయాల్లో యిక్కడికి వచ్చి యిది చెప్పండి అతనిని మాట్లాడేటట్లు

చేయండి అని కొంత రౌద్రాకారంగా వున్న సభలో ఆవేశ పూరితంగా జరిగి వుండవచ్చు. దానికి you have to execuse me ఆ మాటమీకు చెప్పిన పరిస్థితివుంది. అది నేను వుద్దేశ్య పూర్వకంగా చెప్పిన మాట కాదు అని మరొకసారి గౌరవ సభ్యులందరికి మనవి చేస్తున్నాను. నేను ఒక పార్టీకి గాని ఒక వ్యక్తికి గాని లోబడి పోయి ఏదో చేసిన కార్యక్రమం లేదు, ఈ సీటు మీద కూర్చునంతవరకు సరైన ధర్మబుద్ధితో "జస్టిస్ టు ఆల్" అనే పద్ధతిలో చేస్తాను అని మనవి చేస్తూ మీరు చూపిన ఆదరాభిమానాలకు మరొకసారి ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.